# రవి - రాజు ★

రచన:
"జంబో"

డియర్ రాజు!

నేను లెటర్ వ్రాయక దాదాపు పది రోజులైంది. ఒక చిన్న బాధనుండి కోలుకోలేక వ్రాయలేను. ఈ విషయం నీకు వ్రాద్దామా? వద్దా? అన్న మీమాంసలో పడి నీకు వ్రాయలేను. నీకన్న మంచి మిత్రులెవ్వరు? అందుకని ఆ విషయం నీకు వ్రాయకుండా వుండలేక పోతున్నాను.

నేను వుండే రూం ప్రక్కన ఫ్యామిలీ పోర్షన్ వుందన్న సంగతి నీకు తెలుసు. దాదాపు నెల రోజుల క్రితం ఆ వాటాలోకి ఒక ఆఫీసర్ సకుటుంబముగా వచ్చారు.

ఆయనకొక టీనేజ్ కూతురుంది. ఆమె పేరు రూప. అందంగా వుంటుంది చాల అందంగా మాట్లాడుతుంది.

వాళ్ళు ఆ వాటాలోకి వచ్చిన మర్నాడు నుంచే ఆ అమ్మాయి నా రూం కొచ్చేది— పత్రికలు, నవలల కోసం. నా దగ్గర వున్నవి అన్నీ ఇచ్చేవాణ్ని.

అప్పుడప్పుడు కథల గురించి, నవలల గురించి చెప్పేది. నాకు ఆమె అంటే చాల ఇష్టం ఏర్పడింది. ఆమె ఒక్కరోజు రాకపోతే నా మనస్సెంతో బాధపడేది. నేను ఆమెను చాల ఆకర్షితున్నయ్యాను.

ఒకరోజు...

ఆరోజు నాకో దుర్దినం. నన్నేదో శని ఆవహించిన దినం. గంట ఎనిమిది అయ్యుంటుంది. నా రూం తలుపులు దగ్గరగా వేసి వున్నాయి. నేనేదో సెక్సు పత్రిక చదువుతూ మంచంలో పడుకున్నాను. కథ మంచి పట్టులో వుంది. అప్పుడే తలుపు చప్పుడైంది. ఎవరు అని చూశాను. వచ్చింది ఎవరో కాదు. నా అదృష్టం, నా లైఫ్, నా సర్వస్వం. రూప వచ్చి నా మంచం ప్రక్కనే వున్న టేబుల్ పై కూర్చుంది.

నాలో ఉద్రేకం పొంగులు వారింది. ఏం చేస్తున్నానో నాకే అర్థం కావడం లేదు. అప్పుడు నేనో పిచ్చివాణ్నయ్యాను. మంచంనుండి లేచి ఆమెను ఒక్కసారిగా కౌగిలించుకున్నాను.

అనుకోని ఈ ఘటనకు ఆమె భయపడి అరచింది, వాళ్ళ నాన్న బయటనే వున్నాడు. మా రూంలోకి వచ్చారు. అప్పటికే ఆమెను విడిచిపెట్టాను. రూప దూరం జరిగింది. వాళ్ళ నాన్న నన్ను ఏం అనాలో, ఎలా తిట్టాలో అలా తిట్టాడు. అవన్నీ నేను వ్రాయలేను. ఊహించుకోగలవు.

ఆ తరువాత అలా చేసింది నేనేనా అనిపించింది, నన్ను నేనె తిట్టుకున్నాను. నాదగ్గర వున్న సెక్సు పుస్తకాలు అన్నీ కాల్చేశాను అంతకుమించి ఏం చెయ్యగలను?

ఒక మంచి స్నేహితురాల్ని కోల్పోయినా అన్న బాధవుంది, ఆమె స్నేహాన్ని మళ్ళీ సంపాదించాలని వుంది, ఆమెలో స్నేహం సంపాదించడం ఎలా? తొందరగా నీ సలహా వ్రాయగలవు.

ఇక వుంటాను,
నీ "రవి"

★ ★ ★

24 మార్చి 77,
సికింద్రాబాద్.

డియర్ రవి,

నీ లెటర్ అందింది. నీదగ్గరనుంచి లెటర్

Dr. J. Bhagyalakshmi, M.A., Ph.D.,
D-174, W. G. Hostel,
Curzon Road,
New Delhi-1.

Dear Editor,

Let me wish all the best for "Kathanjali" on the occasion of its 39th birthday. May it continue to serve the interests of the reading public while gaining economic soundness for itself.

With best wishes,

Yours sincerely,
J. Bhagyalakshmi.

రాకపోవడంతో నీ ఆరోగ్యం బాగాలేదేమో అనుకున్నాను. కాని నువ్వు వ్రాసిన సంఘటన వల్ల బాధతో వ్రాయలేవని అర్థమైంది.

రవీ! నువ్వు చాల తొందరపడ్డావు, ఇప్పుడు మళ్ళీ స్నేహం కావాలని వ్రాశావు. కాని అసాధ్యం. వారంరోజుల్లో నేను నీదగ్గరకు రాగలను. అప్పుడు అన్ని విషయాలు మాట్లాడుకుందాం.

ఇక సెలవ్,
నీ "రాజు"

★ ★ ★

ఏప్రిల్ మొదట తేదీన రవిదగ్గరనుండి లెటర్ వచ్చింది. అలాగే రవికి రాజుదగ్గర నుండి లెటర్ వచ్చింది.

31 మార్చి 77,
కరీంనగర్.

డియర్ రాజు,

వారంరోజులక్రితం నీకో లెటర్ వ్రాశాను ఒక సంఘటనగురించి, దానికి సలహాగా నీదగ్గర నుంచి లెటర్ వచ్చింది. అదంతా నిజమని నువ్వు నమ్మావు.

మై డియర్ ఫ్రెండ్!

అదంతా వట్టి అబద్ధం. నిన్ను ఫూల్ చెయ్యడానికి కల్పించిన నాటకం అది. అంతే! మైడియర్ ఫూల్.

వుంటాను
"రవి"

* * *

31 మార్చి 77, సికిందరాబాద్.

డియర్ రవి!

మనిద్దరం బాల్యమిత్రలం. మనకెవరైన క్రొత్తగా పరిచయం అయితే పరస్పరం తెలియ చేసుకునేవాళ్ళం. ఈనెల రోజులనుంచి నీదగ్గర నుంచి రెండు ఉత్తరాలు వచ్చాయి. ఆ ఉత్తరాలలో చూచాయగానన్నా ఆ అమ్మాయి గురించి వ్రాయలేదు. అలాంటప్పుడు మొన్నటి నీ సంఘటన నిజం అని ఎలా నమ్మతాననుకున్నావు?

మరియు నీ సంగతి నేను మర్చిపోలేదు. నేను నమ్మి భోల్తాపడ్డానని అనుకుంటున్నావు కదూ? ఈసారికూడ నువ్వే ఫూల్ వయ్యావు. నువ్వు వ్రాసినదంతా నన్ను ఫూల్ చెయ్యడానికి పన్నిన పన్నాగం కదూ!

వుంటా
"రాజు"

